




విద్యుత్ సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: ఆర్.డి.ఎస్.ఎస్. (పునరుద్ధరించిన పంపిణీ పథకం) ద్వారా జిల్లాకు 717.25 కోట్ల రూపాయలు తో గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించనున్నట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావుతెలిపారు. గురువారం నగరంలోని విద్యుత్ భవన్‌లో నెల్లూరు టౌన్ డివిజన్ విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చీఫ్ జనరల్ మేనేజరు కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.వి జయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి, బాల చంద్రశేఖర్, మధు, రాఘవేంద్ర అకౌంట్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అకౌంట్స్ అధికారులు ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి

ప్రజలపై విద్యుత్ భారాలు

- వామపక్ష నాయకుల విమర్శ
- కరెంట్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ ప్రజా బ్యాలెట్
- స్వచ్ఛందంగా ఓటు వేసిన ప్రజలు
- ఛార్జీల పెంపును వ్యతిరేకించిన అత్యధిక మంది



నెల్లూరు నగరంలో ప్రజా బ్యాలెట్‌ను పర్యవేక్షిస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తుందని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాలను మోపడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు ప్రజా బ్యాలెట్ పేరుతో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాయి. సిపిఎం, సిపిఐ, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తదితర వామపక్ష పార్టీల నగర కమిటీల ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట ఈ ప్రజా బ్యాలెట్ జరిగింది. నగరంలో ఆత్మకూరు బస్టాండు వద్ద విద్యుత్ ఛార్జీలు పెంపుదలపై ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయిలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకురావడం, వాటిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహం చూపి అమలు చేస్తుందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడం, రవాణా ఛార్జీలు పెరగటం వల్ల నిత్యావసర వస్తువుల ధరలకు అదుపులేకుండా అనంతరం ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీ పెంపుదలను వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియలో 841 మంది ప్రజలు ఓటు ద్వారా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అనంతరం పోలైన ఓట్లను వామపక్షపార్టీల నాయకులు లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో 831 మంది విద్యుత్ ఛార్జీలు పెంచాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేశారు. 10 మంది మాత్రమే విద్యుత్ ఛార్జీల పెంపుదలకు సమ్మతిని తెలియజేస్తూ ఓటింగ్ వేశారు. ఈ తీర్పుతో రాబోవు ఎన్నికలలో ప్రభుత్వానికి ప్రజలు ఏవిధంగా బుద్ధి చెప్పనున్నారో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఊరట కలిగించే విధంగా కరెంటు ఛార్జీలను తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సి.పి.ఐ (ఎం), నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు జి.నాగేశ్వరరావు, వి. సూర్యనారాయణ, ఎస్.కె.మస్తాన్‌బీ, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, బి.పి నరసింహ, మహిళా నాయకురాలు కత్తి పద్మ, ఏ.శ్రీనివాసులరెడ్డి, మూలం ప్రసాద్, అత్తిమూరు శ్రీనివాసులు, ఆర్.నగేష్, ఎస్.అంకయ్య, సి.పి.ఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, కె.అంజనేయులు, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, కె.రాంబాబు, సిరాజ్, వాటంబేటి నాగేంద్ర, షేక్.ముక్తియార్, కె.నరేష్, కె.స్టాలిన్, వి.ప్రత్యూష్, సుబ్బరాయుడు టి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రూరల్ కమిటీల ఆధ్వర్యంలో..

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిన దానిపై ప్రజాప్రయాణ సేకరణకు సిపిఎం ,సిపిఐ వామపక్ష పార్టీలు ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచడమే కాకుండా 2019 నుంచి వాడుకున్న కరెంటు ఛార్జీలు ప్రజలు కట్టాలని చెప్పడం విచారకరమన్నారు. ఫిక్స్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు,ఇందనపు అదరపు ఛార్జీలు రకరకాల పేర్లతో రూ.25 వేల కోట్లు ప్రజల మీద భారాలమోపిందన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తామని చెపుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ,దీనివల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అనంతరం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో సిపిఎం, సిపిఐ రూరల్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహఇంచారు. ఈ ప్రజా బ్యాలెట్ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరై మాట్లాడారు. వామపక్ష పార్టీలు నిర్వహించిన ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా 417 మంది పాల్గొని ఓట్లు వేశారన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించిన అనంతరం లెక్కింపు ప్రక్రియను సిపిఎం ,వామపక్ష పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొన్న సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య ,సిపిఐ జిల్లా నాయకులు ఎస్‌కె షాన్‌వాజ్ లు ఈ 417 మంది కరెంట్ ఛార్జింగ్ పెంపును వ్యతిరేకిస్తూ నూటికి నూరు శాతం ఓటు వేశారని ఎన్నిక ఫలితాలను ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సేకరణకు తలొగ్గి రకరకాల పేర్లతో కరెంట్ చార్జీలు వసూలు చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రంలో సిపిఎం రూరల్ సెక్రటేరియట్ సభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, ఎం సుధాకర్, ఎస్‌కె షాహినవేగం, ఎస్‌డి. రఫీ అహ్మద్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలగట్ల సురేష్, ఆటో వర్కర్స్ యూనియన్ రూరల్ అధ్యక్షులు కె.శ్యాంసన్, సిపిఎం సీనియర్ నాయకులు అరిగెల రమమ్మ, సిపిఎం శాఖ కార్య దర్సులు వై. ఈశ్వరయ్య, ఆర్టీసీ ఆటో శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిపిఎం సీనియర్ నాయకులు పులిమి నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు సిరాజ్, సిపిఎం ,"సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ఆటో వర్కర్స్ నాయకులు, భవన నిర్మాణ నాయకులు, మహిళా సంఘం నాయకులు, ఆవాజ్ తదితర ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రూరల్ నియోజకవర్గంలో ప్రజా బ్యాలెట్‌ను ప్రారంభిస్తున్న వామపక్షాల నాయకులు



నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద..

కందుకూరు : కందుకూరు పట్టణంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద రాష్ట్ర పభుత్వం పెంచుతున్న విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ప్రజా బ్యాలెట్ గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం మల్లికార్జునరావు ప్రారంభించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ ఇప్పటికి జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు 7సార్లు పెంచిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పన సిఎం ఇన్ని సార్లు పెంచడం వెనుక పెద్ద కుట్ర ఉందని విమర్శించారు. ఈ ప్రజా బ్యాలెట్‌లో మొత్తం 408మంది పాల్గొన్నారు. 402మంది ఛార్జీల పెంపును వ్యతిరేకిసూ తమ ఓటువేశారు.ఒకరు మాత్రమే సమర్థిస్తు ఓటు వేశారు. 5గురు వేసిన ఓట్లు చెల్లలేదు. ప్రజాబ్యాలెట్లును రిటైర్డ్ వార్డన్ బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లెక్కించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎ గౌస్, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, గుడ్లూరు సిపిఎం మండల బాధ్యులు జి వెంకటేశ్వర్లు,ఉలవపాడు సిపిఎం మండల బాధ్యులు జీవీబీ కుమార్, సిపిఎం కందుకూరు పట్టణ నాయకులు డి రామ్మూర్తి, ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎం పద్మ , డిఎం రాయుడు, ఎం ప్రసాద్,సిపిఐ కందుకూరు ఏరియా కార్యదర్శి భూసి సురేష్, సిపిఐ నాయకులు ఆనందమోహన్,వెంకటేశ్వర్లు ,పి కోటేశ్వరరావు ఉన్నారు.



ప్రజాబ్యాలెట్‌ను ప్రారంభిస్తున్న బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం మల్లికార్జున రావు



చెక్కు విడుదల చేస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆన అరుణమ్మ

'జగనన్న చేదోడు' నగదు జమ

ప్రజాశక్తి-నెల్లూరు

పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తూ పేదల పక్ష పాతి గా నిలిచారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుంచి గురువారం జగనన్న చేదోడు పథకం కింద లబ్ధిదారుల ఖాతాలలో బటన్ నొక్కి నగదు జమ చేశారు. వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ ఎం .హరి నారాయణన్ ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన రజకులు, నాయి బ్రాహ్మణులు, దర్జీలకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కుల, మత ,వర్గాలకు, పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. సమాజానికి వెన్నెముక అయిన బీసీలు మిగిలిన వారితో సమానంగా ఎదగాలని సిఎం జగనన్న చేదోడు పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. ఏడాదికి రూ.10,000 చొప్పున గత 4 సంవత్సరాలలో లక్షలాది మంది రజకులు , నాయి బ్రాహ్మణులు, టైలర్లకు 1252 కోట్లు లబ్ధి చేకూర్చారన్నారు. కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో 18090 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున రూ 18.09 కోట్లు ముఖ్యమంత్రి వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. వత్తి చేసుకునే పేద వర్గాల వారు వడ్డీల బారిన పడకుండా ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నాలుగు విడతల్లో రూ. 69.18 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగనన్న చేదోడు పథకం అమలు చేస్తుంది. ఈ పథకంలో జిల్లాకు మొదటి విడత లో రూ .16.57 కోట్లు, 2 వ విడతలో రూ .16.01 కోట్లు, 3 వ విడతలో రూ.18.52 కోట్లు , 4 వ విడత లో రూ .18.09 కోట్లు మొత్తం నాలుగు విడతల్లో రూ .69.18 కోట్లు లబ్దిదారులకు ప్రభుత్వం అందజేసింది.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రసన్న, సంచార జాతుల చైర్ పర్సన్ ఆసిఫా, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య పాల్గొన్నారు.

సచివాలయాల్లో తహశీల్దార్ తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు లోని రెండు సచివాలయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన తహశీల్దార్ కార్యాలయాల్లో ఎవరూ లేకపోవడంతో సచివాలయం ఉద్యోగుల తీరుపై మండిపడ్డారు గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సచివాలయం 1,సచివాలయం 2 కేంద్రాల్లో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో రెండు కార్యాలయాల్లో ఉద్యోగులు ఎవరూ లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహ: వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు.


ఆరోగ్య కార్యక్రమాలు పర్యవేక్షణ

నెల్లూరు : సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్లంటి గ్రామంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు ఎంత మేరకు చేరువ అవుతున్నాయో అన్న అంశంపై కేంద్ర ఆరోగ్య బృందం సర్వే చేసింది. గురువారం కేంద్ర బృందం లీడర్ చంద్రకళ ఆధ్వర్యంలో రాండం విధానంలో ఇంటింటికి వెళ్ళి సర్వే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర బృందంతో పాటు సర్వే కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆదేశాల మేరకు నోడల్ అధికారి టి.రాజయ్య, సుధాకర్‌లు పాల్గొన్నారు.

రైతులు లేని సమావేశాలు వృథా

అధికారులపై ఎంఎల్‌ఎ 'మానుగుంట' ఆగ్రహం

ప్రజాశక్తి-కందుకూరు : వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు రైతులతో సంబంధాలు ఉండటం లేదని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. గురువారం కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధరల స్థిరీకరణ పై జరిగిన సమావేశానికి రైతులు ఎవరు హాజరు కాకపోవడం పట్ల మహీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం అంటే నిర్లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు వ్యవహరించడం పద్ధతి కాదన్నారు మార్కెట్లో ఉన్న ధరలను వ్యాపారులతో చర్చించి రైతులకు గిట్టుబాటు ధర వస్తుందా రాలేదా అనేది తెలుసు కోవడానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేవలం ఉద్యోగులు మాత్రమే హాజరై రైతులు ఎవరూ రాకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతులను చైతన్యవంతం చేసి సమావేశాలకు తీసుకురాలేకపోతున్నారంటే మీ పనితీరు ఎలా ఉందో దీనిని బట్టి అర్థమవుతుందని ఆయన చెప్పారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మీరు సమావేశానికి రావలసిన అవసరం లేదన్నారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరును సంబంధిత ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళతానని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరల కంటే తక్కువగా మార్కెట్లో ధడలు ఉంటే రైతులు వద్ద తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడానికి ఈ సమావేశాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.2024- 25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ప్రకటించిందని వాటిని అమలు జరిగే విధంగా చూడాలని చెప్పారు. సుబాబులు, జామాయిల్ పంటలకు మంచి గిట్టుబాటు ధరలు వస్తున్నాయన్నారు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు చెప్పారు. సమావేశంలో కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.




ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 8వ వార్డులో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన, వైసీపీ నేతల దందాల గురించి వివరిస్తూ కరపత్రాలు నాగేశ్వరరావు పార్టీ నాయకులు ఇంటింటికి పంచారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, స్థానిక నాయకులు రావి రాంబాబు, అత్తోట మాల్యాద్రి, కలవకూరి మాధవరావు, మహర్షి శ్రీను, దివి రవిశేఖర్, వడ్డెళ్ళ వెంకట్రావు, రావి జాలయ్య, రావి వెంకటేశ్వర్లు, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, దివి మల్లికార్జున, ఓరుగంటి వెంకట్రావు, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని శీను, బొట్ల రమణయ్య, నల్లూరి సింగయ్య, బెల్లం వెంకటేశ్వర్లు, పిడికిటి రఘు, గనిపినేని మల్లికార్జున, ఉన్నం కష్ణమోహన్, వేముల నాగయ్య, దివి వెంకటేశ్వర్లు, అమరా రామలింగయ్య, దివి కోటేశ్వరరావు, గుండవరపు రమేష్, ద్రోణాదుల మణి, దివి శ్రీధర్, కల్లూరి శ్రీనాథ్, పచ్చవ నవీన్, రావి పద్మ, చల్లా కష్ణవేణి, అశ్విని సుధారాణి, ముక్కు ప్రసన్న, గోగినేని రాధ, రావి వరమ్మ, వెంకటలక్ష్మి, చిమ్మిరి పావని, జొన్నలగడ్డ సుశీల, వర్ధినేని వరలక్ష్మమ్మ, కంసాని మయూరి, తాటికొండ అనిల్ కుమార్ ఉన్నారు.

ఆటో బోల్తా -వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని పోలినేనిపాలెం, జడ్డప్పలపాడు జంక్షన్‌కి దగ్గర్లో ఆటో బోల్తాకొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన గురువారం జరిగింది. వివరాల మేరకు కందుకూరు మండలం, దోబగుంట గ్రామానికి చెందిన ఇంటూరు మాల్యాద్రి(73) తన ఆటోలో ఓ దున్నపోతును, ఒక పొట్టేలును కొనుగోలు చేసి కందుకూరు తీసుకెళ్తుండగా జడ్డప్పలపాడు జంక్షన్ వద్ద అదుపు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న మార్జిన్లో ఆటో తిరగబడింది. ఈ సంఘటనలో ఆటో మాల్యాద్రిపైన పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన కుమారుడు ఇంటూరు మహేంద్ర ఫిర్యాదు మేరకు వలేటివారిపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన మాల్యాద్రి

'ఒపిఎస్' అమలు చేయాల్సిందే..!

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక దక్షలు



నిరవధి దీక్షల్లో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఉద్యోగులకు నష్టం జరిగే సిపిఎస్, జిపిఎస్ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మొండిగా వ్యవహరిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిందేననపి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతిశర్మలు డిమాండ్ చేశారు. విజయవాడలో యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ పాత పెన్షన్ సాధన కోరుతూ రాష్ట్ర నాయకత్వం నిరవధిక దీక్షలు ప్రారంభించింది. ఈ క్రమంలో గురువారం నగరంలోని జిల్లా యూటిఎఫ్ కార్యాలయంలో దీక్షా శిబిరాన్ని యూటిఎఫ్ సీనియర్ నాయకులు పి.బాబురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒపిఎస్ విధానం అమలు చేస్తే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొంటుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఈ సందర్భంగా యూటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలల్లో ఓపిఎస్‌ని అమలు చేస్తామని ప్రకటించే పార్టీకే ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు మద్దతు ఇస్తాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఒపిఎస్ విధానం అమలు చేసి ప్రజా పక్షాన ఉంటుందా.. లేక జిపిఎస్ అమలు చేసి కార్పొరేట్‌ల పక్షాన నిలుస్తుందో నిర్ణయించుకోవాలన్నారు. యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న నిరవదిక దీక్షా శిబిరానికి అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు ఎస్‌కె. రెహ నాబేగం, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మస్తాన్‌బీ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి.శ్రీదేవి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అల్లాడి గోపాల్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.పెంచలనరసయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ కాలేషా బాషా, జిల్లా అధ్యక్షులు ఎన్‌పిసి ఉదయ భాస్కర్‌లు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్యుయ్య, జిల్లా కార్యదర్శి కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్‌కె ఖాజావల్లి, జిల్లా కార్యదర్శి జి.దయాకర్, జిల్లా కార్యదర్శి ఈ.బాలరాగయ్య, సిపిఎస్ నాయకులు ఎస్.సుబ్రహ్మణ్యం, కె.భాస్కర్‌రావులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'జగనన్న సురక్ష'

తోటపల్లిగూడూరు :ఆరోగ్యం అనే మహా భాగ్యన్ని ప్రజలకు అంది వ్వాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పొట్లపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎంపిడిఒ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సు ధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్ప ంచ్ చిల్లకూరు ప్రసూనమ్మ, తహశీల్దార్ లావణ్య, ఎంపీడీ వో హేమలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రం : జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని, ఈ కార్యక్రమం అన్ని వర్గాల వారికి వైద్యసేవలందుతున్నాయని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం లింగసముద్రం సచివాలయం-2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో నిర్మహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోనే వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చూట్టారన్నారు. అన్ని రకాల పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగానే ఇస్తున్నట్లు తెలిపారు. 541 మందికి వివిధ రకాల వ్యాధులకు డాక్టర్ రమేష్, డాక్టర్ వర్షిత, డాక్టర్ మౌనిక, డాక్టర్ పేరయ్య, డాక్టర్ సమీర్ పరీక్షించారు. తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ శేషుబాబు,ఎస్ఐ బాజీబాబు, సిహెచ్ఓ శ్రీనివాసులు, సర్పంచ్ పులి రాఘవులు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున,వైసిపి నాయకులు సూరం కొండారెడ్డి, మచేపల్లి మాల్యాద్రి, ఉప్పటి వెంకటేశ్వరరెడ్డి,మైలా కేశవరావు,పంచాయితీ కార్యదర్శి మాధవరావు ఉన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు మండలం నాయుడుపాలెంలో గురువారం వైద్య శిబిరము నిర్వహించారు 450 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా చేశారు వైజాగ్ ఆరోగ్య అధికారి డాక్టర్ మారుతీ రావు వైద్య నిపుణులు పాల్గొన్నారు



లింగసముద్రంలో..

కందుకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కందుకూరు గుర్రం వారి పాలెం సచివాలయం పరిధిలో గురువారం ఏర్పాటు చేశారు. జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. ప్రజలందరికి ఆరోగ్యం చేకూరాలనే సంకల్పంతో సిఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఆరోగ్య శిబిరాలు వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసి వివరిస్తున్నారు. సచివాలయం కన్వీనర్లు షేక్ మస్తాన్ బాషా, మల్లీశ్వరి, షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్ ,గహ సారథులు వాలంటీర్లు మున్సిపల్ డి.యా రమేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వైద్యులు ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక నవాబుపేట, సత్యనారాయణ పురం ప్రాంతంలో మహిధర్ అనే యువకుడు దారుణంగా హత్యకు గురైయ్యాడు. వివరాల మేరకు బుధవారం రాత్రి ఓ స్నేహితుడి పుట్టిన రోజు వేడుకల్లో మిత్రుల మధ్య నెలకొన్న చిన్న పాటి వివాదం ఈ హత్యకు దారితీసినట్లు తెలుస్తోంది. జన్మదిన వేడుకల్లో పాత కక్షల నేపథ్యంలో చిన్న పాటి వివాదం చోటు చేసుకుంది. దీంతో మహిధర్ అనే యువకుడు స్నేహితుడు ప్రశాంత్‌పై దాడికి పాల్పడ్డాడు. స్నేహితులందరి ఎదట తనపై దాడికి జరగటంతో కోపోద్రిక్తుడైన ప్రశాంత్ తన వద్ద ఉన్న కత్తితో మహీధర్‌పై విచ్చక్షణా రహితంగా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన మహిధర్ ఘటనా స్థలం వద్దనే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు :భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వావింటపర్తిలో గురువారం ఆయన వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామాలను దాటి బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రూ. కోట్లు ఖర్చుపెట్టి సచివాలయ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తాను జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో ఈ ప్రాంతాలకు తారు రోడ్లు నిర్మించానన్నారు. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదన్నారు. సోమిరెడ్డి గ్రామాల్లోకి వెళితే ఉద్రిక్తతలు సష్టించే విధంగా మాట్లాడటం తప్ప, తాను చేసిన అభివద్ధిని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు తొలుత ఆయన గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారం భించారు. రూ.1.13 కోట్లతో నిర్మించిన వనంతోపు- మొగళ్లూరు రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. పొదలకూరు ఎంపిడిఒ నగేష్ కుమారి, తహశీల్దార్ వీర వసంతకుమార్, మండల ప్రజా ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ, ఎన్. కష్ణమ్ నాయుడు భాస్కర్ నాయుడు ,నారాయణరెడ్డి, పెంచల్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం శేఖర్, వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.



'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి రాపూరు : నెల్లేపల్లి సచివాలయం పరిధిలో తుమాయి గ్రామంలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వైసిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు.ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుస ుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అది . కారులకు రాంకుమార్‌రెడ్డి సూచించారు. వైసిపి మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి , మధుసూదన్ రె1డ్డి ,,జేసిఎస్ ఇంచార్జి నారాయణరెడ్డి తో పాటు అల్లం చింప్పిరయ్య ,అల్లం వెంకటేశ్వర్లు చంద్రమోహన్ పెంచలయ్య ఉన్నారు.



రాంకుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

గ్రంథాలయంలో విద్యార్థుల పఠనం

ప్రజాశక్తి-ఉలవపాడు

చదవటం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక శాఖ గ్రంథాలయములో విద్యార్థిలకు నీతి కథలు జనరల్ నాలెడ్జి విజ్ఞానాన్ని పెంపొందించే వివిధ రకాల పుస్తకాలను చదివించటం జరిగిందని శాఖ గ్రంథ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.

ముఠా కూలీ హఠాన్మరణం

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ముఠాపని చేసే కూలి గురువారం ఉదయం సిమెంట్ బస్తాల మోస్తూ హఠాన్మరణం చెందాడు. సుబ్రహ్మణ్యం (42) కుప్పకూలి కింద పడిపోయాడు. కందుకూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందనట్లు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆత్మకూరు సిఐ వేణు అన్నారు. గురువారం పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్‌లో అంబేద్కర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడా పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాలుగు రోజులు జరిగే ఈ క్రీడా పోటీలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు యువతరం ఎక్కువగా సెల్‌ఫోన్ల వైపు మొగ్గుచూపుతున్నారని, వారు క్రీడలు పై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారీరకంగా దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందించడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడతాయన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ కొంతసేపు వ్యాయామాలు కేటాయించాలని అన్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున మాట్లాడారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ క్రికెట్ క్లబ్ టీమ్ సభ్యులు ఏసుదాసు, శ్రీహరి, సెమీ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని ఏ పి ఎస్ ఆర్ కాలనీలో మెప్మా సిఒ మాధవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సిఒ మాధవి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలు చేసే బాధ్యత తీరిందని తల్లిదండ్రులు అనాలోచితంగా నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేయొద్దని బాలికల రక్షణ సంరక్షణ తల్లిదండ్రులదేనని అన్నారు. బాల్య వివాహాలు నివారించాలని ఏ.పి.ఎస్.ఆర్ కాలనీ సమైక్యా ఈసీ మెంబర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. టి ఎల్ఎఫ్ ఆర్పి సునంద, విజయలక్ష్మి, ఈసీ సభ్యులు సమైక్య అధ్యక్షులు పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళ కూడా చిన్నపిల్లలకి పెళ్లిళ్లు జరగకుండా చూడాలని తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని బిజ్జంపల్లి గ్రామంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై బ్యాంకు మేనేజర్ బి.మనోజ్ కుమార్ గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో చైతన్య జనపద కళాబృందం తో బ్యాంకు పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్షిత బీమా యోజన ఎపీ వై పథకాలు పై అవగాహన కల్పిస్తూ విద్యా వ్యాపార గృహ రుణాలను తక్కువ వడ్డీకే అందిస్తున్నామన్నారు. పాడిపు మహిళలకు ఎమ్మమా రుణాలు ఇస్తు రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకుని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, బ్యాంకు మిత్ర నాయబ్ రసూల్, కోఆర్డినేటర్ అన్వర్ బాషా, బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్య బస్సుయాత్ర ఎందుకు..?

ప్రజాశక్తి-కావలి: దళిత గిరిజనులకు ఏమిచేశారని, "సామాజిక చైతన్య బస్సు యాత్ర" జరుపుతున్నారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళిత గిరిజనులను సంక్షేమ పథకాలు శాపంగా తయారయ్యాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి వివరించారు. గురువారం పట్టణంలోని "జర్నలిస్టు క్లబ్" లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఒక్క పథకం కూడా దళిత గిరిజనులకు అమలు చేయకుండా ఇక రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా దళిత గిరిజనులను మోసం చేయడానికి సామాజిక చైతన్య యాత్ర పేరుతో సామాజిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరపడం దుర్మార్గమైన విషయమన్నారు. దళిత, గిరిజన కార్పొరేషన్లు రద్దుచేసి, ఆ డబ్బులను ఇతరపథకాలకు మళ్లించుకున్నారని, ఎందుకు యాత్ర? అని ప్రశ్నించారు. ప్రజలందరూ ఈయాత్రకువ్యతిరేకంగా మాట్లాడాలని తెలిపారు. కార్యక్రమంలో జరుగుమల్లి వెంకటరత్నం, జ్యోతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలో శనగలు పండించే రైతులు రబీ సీజన్ అవసరమైన శనగను సాగు చేసుకునేందుకు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో పూర్తి వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి డి. రవికుమార్ గురువారం తెలిపారు. సుమారు 1200 ఎకరాలు రైతులు ఈ పైరును సాగు చేస్తారని, ప్రతేడాది 20 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలను ప్రభుత్వం అందించేదని అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితిల వలన ఈసారి 40శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. 20 కేజీల బ్యాగ్ శనగలు సంధి ధర 2180 రూపాయలు కాగా 40శాతం సబ్సిడీపై 1686 రూపాయలకే అందజేస్తున్నామని వివరించారు. 20 కేజీల ఎర్ర శనగలు 1620 రూపాయలు కాగా సబ్సిడీపై 972 అందిస్తున్నామని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ జెరాక్స్ ,పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలి...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆత్మకూరు బ్లాక్ స్థాయిలో 'నా భూమి నా దేశం (మేరా మాటి మేరా దేశ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా భారత స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు అర్పించిన స్వాతంత్య్ర సమర యోధులకు, విధి నిర్వహణ ప్రాణాలు అర్పించిన కేంద్ర, రాష్ట్ర సాయుధ దళాల వీరులకు నివాళి అర్పించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి పూల మాల వేసి నివాళి అర్పించారు. తదుపరి వందేమాతరం జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ దేశ భక్తి అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధి లో తమ వంతు కృషి చేయాలన్నారు. దేశ భక్తులు, సాయుధ వీరుల స్ఫూర్తి పొందాలని కోరారు. తదుపరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుండి దేశ భక్తి అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత సైన్యంలో పనిచేసిన ఉద్యోగ విరమణ చేసిన వీర మరణం పొందిన సైనికులు, వారి కుటుంబ సభ్యులను కె. నాగేశ్వరరావు, దార్ల బుజ్జయ్య , బంగారురు పెంచలయ్య ,4. బ్రహ్మారు, 5. నారాయణరెడ్డి పాకాల నరసింహారావు , బిల్లుపాటి చిన్నయ్య , కొమ్మిరెడ్డి లావణ్య భర్త రమేశ్ , సయ్యద్ సుభాని బాషా గార్లను సన్మానించారు. తదుపరి ప్రతిజ్ఞ ఇంగ్లీషు మీడియం స్కూల్, ఆత్మకూరు, బోయలచిరువెళ్ల గ్రామ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి అందరు దేశ భక్తి నినాదాలు చేస్తూ అమృత కలశంతో, జాతీయ జెండాలతో దేశ భక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారు, ఆత్మకూరు తాహశీల్దారు జగదీష్ , ఎంఇఒ శ్రీనివాస్, ఎపిఎం వెంకయ్య, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు, స్వర్ణం ప్రతినిధి పి. శ్రీహరి, స్పర్శం ప్రతినిధి ఎస్. పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

22న షాదిమంజిల్‌పై సమావేశం

ప్రజాశక్తి-కావలి: కావలిలో 22వ తేదీ ఉదయం 10 గంటలకు షాదిమంజిల్‌పై "షాదిమంజిల్" ఆవరణలో జరిగే సమావేశానికి విచ్చేసి, తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని "కావలి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ" నాయకులు పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని రైల్వే రోడ్డులోని జర్నలిస్టు క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి పట్టణం లోని అన్ని మసీదుల (పెదమసీదు (మసీదుల)) కమిటీ సభ్యులు, ముస్లిం విద్యావంతులు, మేధావులు, ఆలోచనాపరులు, యువకులు, మా ఆహ్వానాన్ని మన్నించి ముందుకు రావాలని కోరారు. కావలి పట్టణంలో అధిక సంఖ్యలోనే ముస్లింలు, ఆర్థిక స్తోమత లేక సొంత ఇళ్లు లేక ఎక్కువ భాగం బాడుగ ఇళ్లలో నివసిస్తున్నారని తెలిపారు. పేదలు పెళ్లిళ్లు జరుపుకునేందుకు పడుతున్న కష్టాలు పట్టణంలోని కళ్యాణ మండపాలకు వేల రూపాయలు చెల్లించలేక పడుతున్న విషయాన్ని గుర్తించారు. వారు చేసిన కృషి వల్ల ప్రభుత్వం మసీదు పట్టణంలోని వివేకానంద పార్కు పక్కన కళ్యాణ మండపం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని మంజూరు చేశారు. రాజకీయాలకు అతీతంగా అందజేసిన ఆర్థిక సహాయ సహకారాలతో మనం ఒక షాదీ మంజిల్ ను నిర్మించుకోగలిగామన్నారు. షాదీ మంజిల్ నిర్మాణం జరిగి, సంవత్సరాలు గడుస్తున్నా నిర్వాహక కమిటీ మరమ్మతులు చేయకపోవడం వలన భవనం దెబ్బతింటున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్. కె.మస్తాన్, సిరాజ్ బాషా, నజీర్ బాషా, నజీర్‌బాషా, హుజార్, జిలాని బాషా, దస్తగిరి బాషా, రఫీ అహ్మద్, జిలానీ, నిజాముద్దీన్, రఫీ పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'


కావలిరూరల్‌లో


ఉదయగిరిలో

ప్రజాశక్తి-కావలి రూరల్: మండల పరిధిలోని సిరిపురం పంచాయతీలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సిరిపురం, నారాయణ పురం, గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకొని ఆరా తీశారు. అనంతరం ఆదిలక్ష్మి బాలింతలకు పౌష్టికాహారం కిట్లను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి ఆలూరు కొండమ్మ, ఎంపిడిఒ ఏవి కష్ణమోహన్, ఎపిఎం కాంతారావు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపని రాఘవులు, సిరిపురం ఉప సర్పంచ్ జ్యోలారావు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హైస్కూల్‌లో తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ గోపి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్ష వైద్య శిబిరంలో వైద్య బందం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను , వైద్యులు రోగులకు నిర్వహించే వైద్య పరీక్షలను వారు పరిశీలించారు. హెల్ప్ డెస్క్‌లను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరంలో రోగుల సమస్యలకు అనుగుణంగా ప్రత్యేక వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు, ఇఒపిఆర్‌డి రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బిట్ -1 సచివాలయం పరిధిలోని ప్రభుత్వ ఏ ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద,మధ్యతరగతి కుటుంబాలకు వరం లాంటిది అన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కుల మతాలకు అతీతంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న జగనన్న అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ వైద్య శిబిరంలో పేదల స్థితిగతుల ను తెలుసుకొని ఐదు మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి ఉచిత వైద్య అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. 2024 ఎన్నికల్లో రెండవసారి జగన్ ను ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం స్త్రీ సంక్షేమ శాఖ వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి ఈశ్వ రమ్మ, ఇ ఓపి ఆర్ డి మల్లికార్జున, ఎంపీటీసీ మట్ల శాంతి, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని వైద్యులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ ఛార్జీలపై ప్రజా బ్యాలెట్


కావలిరూరల్‌లో ఓటేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్ : వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెరిగిన కరెంటు ఛార్జీలపై గురువారం పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఎదుట ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ బ్యాలెట్ ద్వారా మొత్తం 205 ఓట్లు పోల్ అయ్యాయి. పెరిగిన కరెంటు ఛార్జీలను వ్యతిరేకిస్తూ 204 ఓట్లు రాగ అనుకూలంగా ఒక ఓటు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవధి భాస్కర్, నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఎంత బాగుందో ఈ ప్రజా బ్యాలెట్ ద్వారా తెలుస్తుందన్నారు. ఈ ప్రజా అభిప్రాయ సేకరణ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చాలా తీవ్రంగా కనబడు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ముఖ్యమంత్రి ప్రజలకు పెద్దగా వరగబెట్టింది ఏమీ లేదన్నారు. పెంచిన కరెంటు ఛార్జీలు, అన్ని రకాల యూజర్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దుర్గా బాబు, సిపిఎం నాయకులు పసుపులేటి తిరుపాలు, జి మధుసూదన్ రావు, భోగిశెట్టి క్రిష్ణయ్య, వై.కష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు వై.ఉదయ్, డివైఎఫ్ఐ నాయకులు కె.చెన్నయ్య, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.


జలదంకిలో మాట్లాడుతున్న నాయకులు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-జలదంకి

రాష్ట్ర ప్రభుత్వం కరెంటు పిక్స్, కస్టమర్, ట్రూ ఆఫ్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, పేరుతో అసలు బిల్లు కట్టే రెండింతల పైన కరెంటు బిల్లులు వస్తున్నాయని సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక సబ్ స్టేషన్ దగ్గర జరిగిన ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఘాటుగా విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు కరెంటును ముట్టుకొని 20 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్నారని ,ఇప్పుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూడా అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. సబ్ స్టేషన్ కరెంటు ఏఈ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండలం రైతు సంఘం కార్యదర్శి గడ్డం మాల్యాద్రి, సిపిఎం కమిటీ సభ్యులు బత్తల నరసింహ, గోసు ప్రసాదు ,రావి మాధవరావు, గాలం వేనాదయ్య, పాజర్ల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: ప్రజాసంకల్ప పాదయాత్రలో రాష్ట్రమంతటా పర్యటించిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరీ సంక్షేమం కోసం పెట్టిన నవరత్నాల పథకాలు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చారు. అందులో భాగంగా రజకులు, దర్జీలు, నాయీబ్రహ్మణుల ఆర్థిక అభ్యున్నతి కోసం అందచేస్తున్న జగనన్న చేదోడు 4వ విడత అందచేసి వారికి అండగా నిలిచారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీబ్రహ్మణులు, దర్జీలకు వారిని ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో గత మూడు విడతల్లో మన జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 16,563 మంది లబ్ధిదారులకు అందచేయగా, రెండవ విడతలో 16,014 మందికి, మూడవ విడతలో 18,522 మంది లబ్దిదారులకు చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేశార న్నారు.


ఎంఎల్ఎ మేకపాటి క్రమ్‌రెడ్డి

వరి సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని వరికుంటపాడు ,పాతాళపల్లి, పడమటి కంభంపాడు, సోమశిల రైతు భరోసా కేంద్రాలలో జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో రైతు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ లక్ష్మి మాధవి మాట్లాడుతూ రాబోయే సీజన్లో వరి పైరు సాగు చేయుటకు జిల్లా సాగు నీటి సలహా మండలి సమావేశం నిర్ణయం తీసుకున్న తర్వాత నార్లు పోసుకోవాలని తెలియజేశారు. వరి పంటలో విత్తన శుద్ధి ,కలుపు యాజమాన్యం ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు . నత్రజని ఎరువులు అధిక పాళ్లలో వాడడం వలన పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువై సాగు ఖర్చు పెరగడమే కాకుండా దిగుబడి కూడా తగ్గుతుందన్నారు. ఎరువులు భూసార పరీక్షను అనుసరించి వాడాలన్నారు .జీవన ఎరువులు వాడకం వలన నేలకు అందించిన ఎరువులు మొక్కకు సమపాళ్లలో త్వరితగతిన అందుతాయని, దానివలన ఎరువులపై పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు. వరి విత్తనాలు సుడోమోనాస్ 10 గ్రాములు కేజీ విత్తనానికి కలిపి శుద్ధి చేయడం వలన విత్తనాల ద్వారా వచ్చు తెగుళ్లను అరికట్టవచ్చన్నారు .కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ చక్రవర్తి, డాక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, లోకేష్ బాబు, కషి విజ్ఞాన కేంద్రం, శ్రీధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి , వెంకట సుబ్బయ్య, పద్మా రెడ్డి ,శివారెడ్డి, కీర్తన గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మేకపాటికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-జలదంకి: కేశవరం సచివాలయ పరిధిలోని తిమ్మసముద్రం అనంత రాము కాలనీ ఎస్‌సి, ఎస్‌టి కాలనీలతోపాటు ఎస్ఆర్ పురం కండ్రిగలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రావి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజలు తనపై చూపుతున్న అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని, రావి ప్రసాద్ కు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోడలురు ధనుంజయ రెడ్డి,ఎంపీడీవో శ్రీధర్ బాబు తాసిల్దార్ సిహెచ్ పద్మావతి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ బాబు, సురే శేషారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, ఆరోన్, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మేకపాటికి స్వాగతం చెబుతున్న నాయకులు

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

ప్రజాశక్తి-జలదంకి: రాజకీయంగా తెలుగుదేశం పార్టీని ఎదుర్కోలేకనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు స్పష్టం చేశారు. గురువారం జమ్మలపాలెంలో నీ ప్రజలు చంద్రబాబు నాయుడు విడుదల కావాలంటూ గ్రామ దేవత పోలేరమ్మకు 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొల్లినేని వెంకట రామారావును ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చంద్రబాబు నాయుడు పోలేరమ్మ దయవల్ల విడుదల అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, చరమ గీతం పాట పడాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారని వచ్చేది తెలుగుదేశం పార్టీ అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, జనసేన నేత నిమ్మలపల్లి రామచైతన్య, టిడిపి నేతలు పూనూరు భాస్కర్ రెడ్డి, ఒంటేరు జయచంద్ర రెడ్డి, పచ్చ పెంచలనాయుడు, కంచర్ల వినోద్ , సింగమనేని మనోజ్ కుమార్, కాకు శ్రీకాంత్, షేక్ ఖాజావలి, కాకు వంశీ, జాజుల కోటేశ్వరరావు, ఫోలు బోయిన మాలకొండయ్య, పొన్నం రవి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బొల్లినేని వెంకటరామారావు

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

ప్రజాశక్తి-కలిగిరి : విజయదశమి పండుగను పురస్కరిం చుకొని కలిగిరి జెడ్‌పి హైస్కూల్లో నేటి నుంచి స్వర్గ శ్రీ బండారు యానాదయ్య క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగు తాయని నిర్వాహకులు జనసేన మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనా రాయణ గురు వారం తెలిపారు. ప్రథమ బహుమతి 15116, ద్వితీయ బహుమతి 10116, తతీయ బహుమతి 5116 లుగా నిర్ణయిం చామని నిర్వాహకులు వైసీపీ కలిగిరి టౌన్ అధ్య క్షుడు బండారు మల్లికార్జున కోసూరు సురేష్, సునీల్ తెలిపారు.

'సజ్జల'ను కలిసిన మునీర్ జాన్

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారులు సజ్జల రామకష్ణారెడ్డి ని తాడేపల్లి కార్యాలయంలో వైఎస్ఆర్.టి.ఎఫ్. నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. మునీర్ జాన్, గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కెవి.నారాయణ రాజు, జిల్లాప్రధాన కార్యదర్శి షేక్.మునీర్ జాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు రఘురామరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

గొడుగులు అందజేత

ప్రజాశక్తి-కావలి: పట్టణంలో బుధవారం రాత్రి బందావనం కాలనీలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వరునికి "కావలి పట్టణ మండల విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం"ఆధ్వర్యంలో గొడుగులు సమర్పణ కార్యక్రమం రంగ రంగ వైభ వంగా జరిగింది. పట్టణంలోని విష్ణాల యం నుండి విశ్వబ్రాహ్మణులు పసుపు వస్త్రాలు ధరించి, ఎంతో నిష్టగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుత్తూరు సుధాచారి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని పటాన్ని పట్టుకుని గొడుగులతో, గోవింద నామస్మరణలతో ముందుకు సాగారు.

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-జలదంకి

గోపనపాలెం సర్పంచ్ గండు వెంక రెడ్డి కుటుంబాన్ని ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి గురువారం పరామర్శించారు. సర్పంచ్ వెంక రెడ్డి, వైసిపి నేత కష్ణారెడ్డిల తండ్రి గండు సుబ్బారెడ్డి బుధవారం రాత్రి స్వర్గస్తుల య్యారు. ఈ క్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి తదితరులు సర్పంచ్ వెంక రెడ్డి కష్ణారెడ్డి లను గోపన్నపాలెం లోని వారి స్వగహంలో పరామర్శించారు.

ఎపికి 'జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి-సంగం: స్థానిక టిడిఆర్ కళ్యాణ మండపంలో వైసీపీ మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై వైసీపీ సర్పంచులు, గహ సారథులు, సచివాలయం కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి సంబందించిన విది విధానాలను వారికి వివరించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా సిఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి సిఎం అవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో గహ సారథుల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, దువ్వూరు సొసైటీ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, వైసీపీ బిసి నాయకులు ప్రసాద్ గౌడ్, సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, చంద్రా రెడ్డి, మోహన్ రెడ్డి, రఘురామయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి: కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లె ఉదయ్ భాస్కర్ ఇటీవల మతి చెందిన సందర్భంగా అయన భౌతికకాయాన్ని దర్శించడానికి పి ఎబిసి డైరెక్టర్ జి.డి.డి. దివాకర్ అందుబాటులో లేని కారణంగా గురు వారం వారి గహానికి వచ్చి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనబాధను వ్యక్తపరుస్తూ ఆయన గతంలో కావలి పట్టణ ప్రజలకు చేసిన సహాయ, సహకారాలను అయన భార్యకు వివరించడం జరిగింది. అంతేకాకుండా నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఆయన చేసిన సేవలను మరువురానివని కొనియాడారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఐదు సార్లు వైద్యశాలకు వెళ్లి పరామర్శిం చారు. ఈనెల 21వ తేదీ జరిగే ఉత్తర క్రియలకు తప్పక హాజరవుతానని కుటుంబ సభ్యులు అడిగిన మేరకు సమాధానం ఇచ్చారు. వీరితో పాటు జోషి పాల్గొన్నారు.



గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని కాలేరిగుంట గిరిజన కాలనీలోని నిరుపేద గిరిజనులకు గురువారం అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఘని బాషా మాట్లాడుతూ కావలి పట్టణ నివాసి మంచి సుపరిచితులు అయిన నల్లూరి. రామ్మూర్తి 11వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులైన నల్లూరి. మధుబాబు, నల్లూరి. గోపీచంద్ ల దాతత్వంతో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

సిఐ గిరిబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి: సిఐ వి. గిరి బాబుకు గండిపాలెం గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి సుబ్బారెడ్డి గురువారం సన్మానం చేశారు. ఇటీవల 1983 నుంచి 2023 వరకు చదివిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనివార్య కారణాలతో సిఐ గిరిబాబు కార్యక్రమానికి రాకపోవడంతో పూర్వ విద్యార్థులే సర్కిల్ కార్యాలయానికి వెళ్లి శాలువా మెమెంటోతో సత్కరించారు. ఇటీవల ఎస్‌పి ద్వారా అవార్డు అందుకున్న సందర్భంగా సిఐను వారు అభినందిం చారు.


మాట్లాడుతున్న ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ

అదనపు గదుల నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి-ఉదగిరి: మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతోన్న జగనన్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంక్రీట్ ప్లాస్టింగ్లు చేసిన గోడలకు, శ్లాబ్‌లకు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం పూట వాటర్ తో క్యూరింగ్ చేయాలని జగనన్న మనబడి నాడు నేడు కింద మంజూరైన ప్రతి పనికి నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు కమిటీ సభ్యులకు తెలిపారు. కార్యక్రమ ంలో ప్రధానోపాధ్యాయులు వి. బాల కేశవులు, సిఆర్ఎంటి ఇనాయతుల్లా పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి.: సంయుక్త సేవాసంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణం కాలేరు గుంట సమీపంలో రోడ్డు జీవనం సాగిస్తున్న గిరిజన యాచకులకు సాఫ్ట్వేర్,ఉద్యోగిని కె.మానస సహకారంతో ముగ్గురికి నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేయడమే కాకుండా ఆరు కుటుంబాలకు డ్రమ్ములు వితరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు ఎం. అజిత్ బాబు పాల్గొని సాఫ్ట్వేర్ ఉద్యోగిని మానస ముగ్గురు వద్ధులను దత్తత తీసుకొని, వారికి ప్రతి నెలా సంయుక్త సేవా సంస్థ ద్వారా వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేస్తూఉన్నారని తెలిపారు.

పాదర్తి నాగరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి: కావలి ట్రంక్ రోడ్డు లో గాంధీ విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు, కావలి మండల ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు, పాదర్తి నాగరాజుకి ఆయన వివిధ రంగాలలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా"హోప్ టెక్నాలజికల్ యూనివర్సిటీ అఫ్ యూ ఎస్ ఏ " వారి ఆధ్వర్యంలో" డాక్టర్ అఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు "ప్రదానం చేశారు. ఈఅవార్డు హైదరాబాదులోని శ్రీ త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో సర్టిఫికెట్ అందజేశారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కావలి.: రెడ్ క్రాస్ ద్వారా సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు వాలంటీర్లగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు డి రవిప్రకాష్ కోరారు. గురువారం ఆయనడి.బి.ఎస్ ఇంజినీరింగ్, కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచన మేరకు రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ శ్రీధర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి అశ్వనికుమార్ పరిడ,లు పది లక్షల మంది నూతన వాలంటీర్ల నమోదు కార్యక్రమం చేపట్టారన్నారు.కార్య క్రమంలో డిబిఎస్ కళాశాల కరెస్పాండెంట్ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కావలి రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి,డి.బి.ఎస్,పరిపాలనాధికారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడే డయల్ యువర్.డిఎం.

ప్రజాశక్తి-కావలి.: "డయల్ యువర్ డిఎం" శుక్రవారం ఉదయం 11 నుంచి12గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరుశ్రీనివాసులు తెలిపారు.ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈకార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలను తెలపాలని తెలిపారు. ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు, రాయితీల గురించి తెలుసుకొని డిపో అభివద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 361 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad,
rep. by its Manager&Authorized Officer Ch.V. Gopal Reddy ...Plaintiff

AND

Sri.T.Vijay Kumar ...Defendant

To,
Sri.T.Vijay Kumar, S/o. Narayana Rao
Aged about 39 Years, Occ: Business, R/o. Plat No.105, Venkatadri Residency, Beside Nellore South Railway Station, Nellore, A.P-524001 .

Take Notice that the above mentioned Suit is filed against you for recovecy of a sum of Rs.1,38,761-21ps_towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 29-12-2023. In case of your failure to attend before the Court on 29-12-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff , Flat No.402 , Nirmal Ratna Aprts, Opp:R.S.Brothers, Chandanagar , Gangaram Village, HYDERABAD-50